విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 25,జూలై 2023

రైతులకు పెట్టుబడి సాయాన్ని తెలంగాణను చూసి ఏపీ నేర్చుకోవాలి

- ఆగస్టు 7న విజయవాడలో మహాధర్నా
- ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : రైతన్నలకు పెట్టుబడి సాయం పదివేల రూపాయలు ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వాన్ని చూసి ఏపీ నేర్చుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం పట్టణంలో రైతుల సమస్యల పరిష్కారం పై కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. రైతు భరోసా పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పరిహారాన్ని కలుపుకొని 13500 ఇస్తూ రైతులను మోసగించుతూ ఉన్నారన్నారు. పంటల బీమా పరిహారం.. పరిహాసంగా మారింది కానీ నష్టపోయిన రైతును ఆదుకోవాలని కనీస మానవీయత విలువలను మరిచిన సీఎం జగన్ మరిచారన్నారు. జూలై వచ్చిన వర్షాలు సకాలంలో రాక వర్షం కోసం ఎదురుచూస్తూ పంటలు వేయలేని పరిస్థితి నెలకొంది. నష్టపోయిన ప్రతి రైతుకు 2022 పంటల బీమా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 7న విజయవాడలోరైతుల ఆధ్వర్యంలో మహాధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. అన్నదాతను ప్రభుత్వం ఆదుకోకపోతే సీఎం ముక్కును నేలకు తాకించేంతవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఆకాశాన్ని అంటుతున్న మిరప, టమోటా, నిత్యవసర వస్తువులు ధరలను చూసి సామాన్య మానవుడు ఉపవాసాలు ఉండే పరిస్థితి నెలకొన్నది అన్నారు. కేంద్రంలో మోడీ ,రాష్ట్రంలో సీఎం జగన్ అనుసరిస్తున్న వైఖరితో పంటలకు కనీస మద్దతు ధర, పెట్టుబడి సాయాన్ని ఇవ్వకుండా మోసగిస్తున్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తులతో రైతు ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తూ ఉందన్నారు. సీఎం జగన్ బటన్ నొక్కారు కానీ.. నష్టపోయిన రైతులకు ఉచిత పంటల బీమా పరిహారం మాత్రం రాలేదన్నారు. పంటలు నష్టపై సర్వస్తము కోల్పోయి... పట్టణాలకు వలస వెళ్లే బ్రతుకు జీవనం సాగించే పరిస్థితి వచ్చింది అన్నారు. ప్రభుత్వం పంటలకు ఇచ్చే పరిహారం బీమా గోరంత సాయం కొండంత ప్రచారం చేసుకుంటున్నారు అన్నారు. కన్నీరు పెడుతున్న అన్నదాతను చేయూతను ఇచ్చే సాయాన్ని మరిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రైతు సంఘం సి. మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి డి చిన్నప్ప యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థలు బంద్

విశాలాంధ్ర - జెఎన్‌టీయుఏ: సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక సదుపాయాల నిర్లక్ష్యం, విద్యకు హక్కు చట్టం అమలు , ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో దోపిడి నిర్మూలనకు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయి స్వామి, కార్యదర్శి చిరంజీవి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు బండి పరుశు రాం, జిల్లా అధ్యక్షుడు గుత్తా ధనంజయ , ఏపీ ఎస్ఎఫ్ అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల రాఘవేంద్ర, ఏఐఎస్ఐఏ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, కార్యదర్శి సంతోష్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ, బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐక్య విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చారు తెలిపారు. సోమవారం ఆర్ట్స్ కళాశాల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు బైకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఐక్య విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ.. కేజీబీవీ, గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక , వార్డెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయింపు, జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం కల్పన, పరిశోధన కేంద్రాలు ఆధునికరణ, డిగ్రీ కోర్సులో పాత విధానం, కేంద్రీయ విశ్వవిద్యాలయానికి నిధులు మంజూరు అంశాలపై నిర్లక్షపై ప్రభుత్వానికి నిరసన తెలియజేయునట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసి భావితరాలకు భవితకు బాసటగా నిలవాలని కోరారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ హక్కు చట్టం తీసుకురావాలని, జీవో నెంబర్ 72 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే పై కేసు నమోదు చేసి శిక్షించాలి

విశాలాంధ్ర-రాయదుర్గం: అనంతపురం జిల్లా రాయదుర్గం లోని పత్రిక విలేఖరి వెంకటేష్ పై ఎమ్మెల్యే చేయించిన ధమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ అనంతపురం జిల్లా రాయదుర్గం లో పత్రిక విలేఖరి వెంకటేష్ స్థానిక ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని, వార్తను ఆయనకు వ్యతిరేకం గా వ్రాసాడని దీనిపైన మండి వద్ద ఎమ్మెల్యే సదరు విలేకరి ఇంటిని జెసిబి ద్వారా కూలగొట్టించడం మేకాక అతనిపై అక్రమ కేసులు కూడా బలాయించడం సమంజసం కాదని జగదీష్ అన్నారు. ఈ విషయాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని, ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే పత్రిక విలేఖరి పై ఇటువంటి దాడి చేయడం ఎమ్మెల్యే కు తగదని, ఇది అప్రజాస్వామిక చర్యగా కోర్టు సదరు ఎమ్మెల్యే పై సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసి శిక్షించాలని జగదీష్ డిమాండ్ చేశారు.

పాల డైరీ పునర్దించండి

విశాలాంధ్ర-శెట్టూరు: పాల డైరీ పునర్దించండి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండలి విస్తరణ అధికారి ఓబులేష్ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుండి పాలసితలీకరణ కేంద్రం మూత పడిపోయింది. దీనిపై మండల అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకున్న పాపను పోలేదు. ఎన్నోసార్లు పాడి రైతులు పాలను అమ్ముకోవడానికి పక్క రాష్ట్రమైన కర్ణాటక ప్రాంతానికి వెళ్లాల్సి పరిస్థితి ఏర్పడిందని,గతంలో మండల కేంద్రంలో ఉన్నటువంటి పాలసీతలికరణ కేంద్రం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కళ్యాణ్ దుర్గం తాలూకా కన్వీనర్లు రామన్న, యాటకల్లు రామమూర్తి , మండల అధికార ప్రతినిధి బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాక్షేత్రాన్ని నిర్మించి ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : మండలంలో కళాకారులకు కళాక్షేత్రాన్ని

నిర్మించాలని సోమవారం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వై.వెంకట్రాంరెడ్డి నివాసానికి వెళ్లి ఆయనకు కళాకారులు వినతి పత్రాన్ని సమర్పించారు. శుభోదయం ఆర్ట్స్ సభ్యులు జి.బి.ఎం. చలపతి, పద్మశ్రీ ఘంటసాల కల్చరల్ సభ్యులు పి.సి.కుళ్లాయప్ప ,శ్రీ వెంకటేశ్వర కళానికేతన్ సభ్యులు భగవంతుప్ప, లక్ష్మీపతి,పరంజ్యోతి నాటక కళా సమితి సభ్యులు పరంధామయ్య, ఘంటసాల ఆర్కెస్ట్రీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, గొప్ప కళాకారులు రైల్వే ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ సుధాకర్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య పాల్గొన్నారు.

విలేకరి కుటుంబానికి రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బొమ్మనహల్ మండలంలో ఒక దినపత్రిక విలేకరిగా పనిచేస్తున్న వెంకటేష్ కుటుంబానికి రక్షణ కల్పించాలని సోమవారం బొమ్మనహల్ పాత్రికేయులు తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. మండలంలోని ఉద్దేహల్ గ్రామంలో శనివారం బంకులు, కాంపౌండ్ వాల్ తొలగించడంపై ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకుని వాటిని తొలగించడానికి ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో కోరారు. ఆక్రమణల్లో ఉండి ఉంటే నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలతో తొలగించుంటే ఎలాంటి అభ్యంతరం ఉండేది కాదని పాత్రికేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఓబులేష్, జాకీర్ హుస్సేన్, హనుమంతు, మహేష్ పాల్గొన్నారు.

ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని స్థానిక సీపీఎం కార్యలయంలో సోమవారం వివిధ ప్రజా సంఘాలు, మేధావులు మైనారిటీ దళిత గిరిజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు జగ్గిలి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఆర్కే నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ మారణ హెూమాన్ని ముక్తకండంతో ఖండిస్తున్నామన్నారు. ఇటువంటి సంఘటనలు మానవతా కోణంలో ప్రతి పౌరుడు ఖండించాలని పిలిపునిచ్చారు. దీనిపైన పార్లమెంట్లో చర్చ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.మణిపూర్ లో జరుగుతున్న అల్లర్లు వెంటనే తగ్గించలేని పక్షంలో అక్కడ రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈనెల 26వ తారీకు పట్టణంలోని బీరప్ప గుడి సర్కిల్ నుండి గాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు.ఈ నిరసనకు ప్రజలందరూ పాల్గొనాలని పిలువునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు ఆలం నవాజ్,మహేంద్ర,భీమలింగ,కోరి చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

అయంకి వెంకటరమణయ్య జయంతి

విశాలాంధ్ర-పామిడి: జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురం నగరంలో సోమవారం అయంకి వెంకటరమణయ్య 133వ జయంతి వేడుకలు జరుపుకున్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎల్.ఎం.ఉమా మోహన్ రెడ్డి,కార్యదర్శి పి. రమ విచ్చేసి అయంకి చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.ఉప గ్రంథాలయ అధికారివి.సుబ్బరత్నమ్మ,,ఇంతియాజ్ అహమ్మద్, బాషా, కావేరి,మల్లి కార్జున, సిబ్బంది గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కాలవ ఆరోపణలు మానుకో

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: ఏకవచనంతో మాట్లాడటం, అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలని మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజ్‌నాయక్ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం మండలంలోని చెర్లోపల్లిలో నాపైన ఏకవచన పదజాలంతో వాడు, వీడు, గుండా, ఇసుక, మట్టి దోపిడి చేస్తున్నానంటూ అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఏకవచన పదజాలంతో మాట్లాడే సంస్కృతి మాకు లేదని, మా తల్లిదండ్రులు, వైయస్ఆర్‌సిపి పార్టీ, మా నాయకుడు కాపు రామచంద్రారెడ్డి ఏకవచన పదజాలంతో మాట్లాడే సంస్కృతి నేర్పలేదన్నారు. గతంలోనే మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మురడి ఆంజినేయస్వామి దేవాలయంలో ఎవరూ ఆక్రమంగా ఇసుకను, మట్టిని దోచుకున్నారో ప్రమాణం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కూడా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మంత్రిగా ఉన్న మీరు ఇసుక, మట్టిని దోచుకోలేదని ప్రమాణం చేయాలని ఆయన సూచించారు. కానీ మీరు ప్రమాణ స్వీకారానికి రాక పరిపోయారన్నారు. 2014అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మీరు ఆస్థివివరాలను తీయాలని, నేను కూడా వైయస్ఆర్ ప్రభుత్వం హయాంలో నా ఆస్థి వివరాలు చూపించడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీ పత్రికలోనే మీపై రాసిన వార్తలను గమనించాలని ఆయన సూచించారు. మీరు మంత్రిగా ఉన్నప్పుడు వాల్మీకులకు ఏఒక్క పదవినైనా ఇచ్చిన పాపాన పోలేదని, మా నాయకుడు కాపు రామచంద్రారెడ్డి గిరిజన కుటుంబం నుండి వచ్చిననన్ను మార్కెట్‌యార్డు ఛైర్మెన్ చేశారన్నారు. ఆరోపణలు చేసేముందు మీరు ఆలోచించాలని, అయిన తర్వాత ఆరోపణలు చేయాలని ఆయన తెలిపారు. మండలంలో కార్యకర్తలను రెచ్చిగొట్టే పద్దతిని మానుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల సమయాల్లో రాయదుర్గం నియోజకవర్గంలో అందరూ అన్నదమ్ములా ఉంటారని, కానీ మీరు నియోజకవర్గానికి వచ్చిన తర్వాత అందరిని రెచ్చెగొట్టే సంస్కృతి వచ్చిదని, దీనిని మానుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నూరుస్వామి, జాజరకల్లు సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున, సచ్చివాలయ కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచ్ రుద్రేష్, విద్యాకమిటి ఛైర్మెన్ తొండే వెంకటేష్, సందీప్‌గౌడ, కల్యం సురేష్, కల్యం నాగరాజు, సురేష్‌యాదవ్, సింగాడి మంజునాథ్, హనుమంతరెడ్డి, కరడి మల్లికార్జున, బోయ నాగరాజు, శివారెడ్డి, గౌవిసిద్ధ, తిమ్మారెడ్డి, ఎర్రిస్వామి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - శింగనమల : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆఫీస్ బ్యారర్స్ సమావేశం అనంతపురం జిల్లా సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి పెద్దయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానీకి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లాకార్యదర్శి సి. జాఫర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలో తాడిపత్రి పట్టణంలో ఆగస్టు 27,28 తేదీలలో నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రైతులు వ్యవసాయంపై ముగ్గు చూపక పండిన పంటల గిట్టుబాటు ధర లేక కూలీలుగా మారారన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, ఉపాధి పని దినాలను 200 రోజులకు పెంచాలని ప్రతికూలికిరోజుకు 500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులు ఉపాధి పనిలోని అక్రమాలను అరికట్టి కూలీలకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు, ఆఫీస్ బేరర్ సంజప్ప, చెంద్రాయుడు, కుళ్లాయప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై కలెక్టర్ స్పందించాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: పెన్నా నదిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నవారి పై చర్యలు తీసుకోవాలని సిపిఐ కళ్యాణదుర్గం నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం అనంతపురంలో జరిగిన జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో సిపిఐ నాయకులు ఫిర్యాదు చేశారు. కంబదూరు మండలం కర్తనపర్తి గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వాహనాలను జెసిబిలను సీజ్ చేయాలని రైతు సంఘం నియోజకవర్గం కార్యదర్శి నరసింహులు కళ్యాణదుర్గం మండల కార్యదర్శి ఆంజనేయులు తో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ దానిని విచారణ చేయమని జాయింట్ కలెక్టర్ కు అందజేశారని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేలాది క్యూబిక్ మీటర్ల ఇసుకను మంత్రిగారి మౌఖిక ఆదేశాలతో వారి అనుచరులు లక్షల రూపాయలు వసూలు చేసి పెన్నా నది నుండి అక్రమంగా తరలిస్తున్నారు అన్నారు. మొన్నటిదాకా బ్రహ్మసముద్రం మండలం అజ్జయ్య దొడ్డి స్టాక్ పాయింట్ పేరుతో వైసిపి ప్రజా ప్రతినిధులు కోట్ల రూపాయలు కొల్లగట్టారు అన్నారు. అది బంద్ కావడంతో వేదావతిని దోచేసిన ఇసుక మాఫియా పెన్నా నది మీద పడిందన్నారు. జిల్లాలో మూడు ఇసుక రీచులకు, నాలుగు స్టాక్ పాయింట్లకు మాత్రమే పరిమిషన్ ఉన్నదని, మిగిలిన చోట ఇసుకను దోచే అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని అధికారులు బూటకపు మాటలు చెప్తున్నారు అన్నారు. పోలీసులు, మైనింగ్ మరియు విజిలెన్స్ అధికారులు మంత్రి గారితో కుమ్మక్కై కోట్ల రూపాయల ఇసుకను పెన్నా నదిలో తరలిస్తున్నారు అన్నారు. అక్రమ ఇసుక దందాకు పర్మిషన్ తెచ్చుకోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, దీనికి వ్యతిరేకంగా పెన్నా పరివాహక ప్రాంత రైతుల సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమిస్తామన్నారు. నిన్నటి దినం సిపిఐ హెచ్చరికలతో ఆగిన ఇసుక మాఫియా మళ్లీ ఇవాళ జెసిబి లు పెట్టి టిప్పర్లతో ఇసుక తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఇసుక మాఫియా కు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామన్నారు.

అన్యాక్రాంతమైన భూములను దక్కేంతవరకు ఉద్యమిస్తాం

విశాలాంధ్ర-శింగనమల: దళితుల భూములు ఆక్రమించిన అగ్రవర్ణాలపై చర్యలు తీసుకొని దళిత మహిళల భూములను తిరిగి వారికే కేటాయించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రంగాపురం పుల్లప్ప చిన్న ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్చార్జి వెంకటాపురం చంద్ర ఆధ్వర్యంలో శింగనమల మండల తహసిల్దార్ కార్యాలయం ముందు గోనెపట్టలతో వినూత్ననిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయన పల్లి గ్రామానికి చెందిన దళిత మహిళలు లక్ష్మీదేవి, వసుంధరమ్మ, వరలక్ష్మమ్మ లకు వారి వారసుల నుండి 1960 లో డి.ఫారం పట్టాలు పెరవలి గ్రామ రెవెన్యూ పొలం సర్వే నంబర్ 160 లో విస్తీర్ణం3-60 ఎకరాల భూమి పొంది అనుభవిస్తున్నారని, అయితే కొద్దిమంది భూస్వాములు అసైన్మెంట్ చట్టానికి అర్హత లేని వాళ్ళు పదుల ఎకరాల స్వంత భూమి కలిగిన వారు పేదల భూములనుకబ్జాచేస్తున్నటువంటి వారికి శింగనమల మండలం తాహసిల్దారుఅనుకూలంగా నివేదికల పంపడం బాధాకర మన్నారు. పేదల పక్షాన అధికారులు లేకపోవడం విచారకరమని, ధనవంతుల నుండి వేల రూపాయల డబ్బులను తాహసిల్దార్ తీసుకొని తప్పుడు పద్ధతులలో నిరుపేదలకు అన్యాయం చేసి భూస్వాములకి అండగా నిలబడ్డారన్నారు. ఈ అన్యాయాన్ని ఎంఆర్పిఎస్ కమిటీగా ఖండిస్తున్నామని, దళిత మహిళలు తమ భూమిని రక్షించుకోవడానికి రాత్రిపూట సైతము భూమిలో నిరసన చేయాల్సి వచ్చిందని, ఆ సందర్భంలో అనారోగ్యానికి గురైన మహిళ తీవ్రఇబ్బందులు ఎదుర్కొందన్నారు. అయినా మొక్కువోని దీక్షతో తమ భూమిని కాపాడుకోవడం కోసం ఆందోళనలు చేస్తూనే ఉన్నా కూడా అధికారులు స్పందించకపోవడందురదృష్టకరమన్నారు. సింగనమల మండల తహసిల్దార్ అరాచకాలను అనంతపురం రెవెన్యూడివిజనల్ అధికారి దృష్టికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, మండల రెవెన్యూ అధికారుల తప్పుడు నివేదికలు పంపించారని, దళితులకు భూములు దక్కేంతవరకు ఆందోళనలను ఉధృతం చేస్తామని, హెచ్చరించారు,మండల తాహసిల్దార్ జిల్లా రెవెన్యూ అధికారులకు పంపిన తప్పుడు రిపోర్టును ఉపసంహరించి పేదలకు అనుకూలంగా నివేదికలు పంపాలని కోరారు.నాయన పల్లి గ్రామానికి చెందినబాధితులు,లక్ష్మీదేవి వరలక్ష్మి, వసుంధర,రాజు పాల్గొన్నారు.

డ్రైనేజ్ మంజూరు చేసిన స్వచ్ఛంద సంస్థ

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండలం బ్రహ్మసముద్రం గ్రామం ఎస్సీ కాలనీలో కాలనీ ప్రజలు డ్రైనేజీలు లేక, వర్షం నీళ్లు, సిసిరోడ్ల మీద నిలబడి మురికి కాలువను తలపిస్తూ, దోమలు క్రిములు ఏర్పడి, కాలనీ మొత్తం మురుగు వాసన వస్తు ఉండేది. దీని ద్వారా ప్రజలు 30 సంవత్సరాలుగా తీవ్రమైన అనారోగ్యం పాలు అవుతుండేవారు. దీనిని ఆర్డిటి సంస్థ వారు దృష్టికి కాలనీవాసులు తీసుకువెళ్లగా, సంస్థ వారు సహృదయంతో సోమవారం ఉదయం 10 గంటలకు సంస్థ వారు దాదాపు 25 లక్షల రూపాయలతో డ్రైనేజీలకు, రీజినల్ డైరెక్టర్ శ్రీకృష్ణారెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం కాలనీ ప్రజలు, గ్రామ పెద్దలు మరియు ఆర్ డి టి సిబ్బందితో కలిసి ఆర్ డి టి స్కూల్ నందు సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఫోటోకు పూలమాలలు వేసి పూజా కార్యక్రమం చేశారు. ఈ సమావేశంలో రీజినల్ డైరెక్టర్ మాట్లాడుతూ, ఆర్ డి టి సంస్థ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎలాంటి సహాయ, సహకారాలు అందించడంలోనైనా ముందు వరుసలో ఉంటుందని అందులో భాగంగానే ఈరోజు బ్రహ్మసముద్రం ఎస్సీ కాలనీ నందు 25 లక్షలు వ్యాయామంతో డ్రైనేజీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలియజేశారు. అలాగే కీర్తిశేషులు దిగువంగత ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ను గుర్తు చేస్తూ ఆయన చేసినటువంటి మంచి కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేశారు. విన్సెంట్ ఫెర్ ఎప్పుడు పేద ప్రజల గుండెల్లో ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కనేకల్ ఏరియా ఏటిఎల్ శ్రీనివాస్ రెడ్డి,కమ్యూనిటీ ఆర్గనైజర్ బాలు, రీజనల్ ఇంజనీర్ చంద్ర, గ్రామ సర్పంచ్ వన్నప్ప, గ్రామ పెద్దలులోకేష్ గౌడ్, బి రామప్ప, రామాంజి, మరియు కమ్యూనిటీ సభ్యులు లింగన్న, శివరాజ్, చెన్నక్క,యాల్లక్క ముక్కన్న, ఎల్లప్ప మరియు కాలనీ ప్రజలు హాజరైనారు. అలాగే ఆర్డిటి సంస్థ వారికి కాలనీ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటామని తెలియజేశారు.

స్థలాలను అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 530 /ఏ లో 13 సెంట్లు పబ్లిక్ స్థలాన్ని ఉరవకొండ పట్టణానికి చెందిన కొత్త శ్రీనివాసులు హ్యాండ్లూమ్ సొసైటీకి 2005 సంవత్సరంలో గ్రామపంచాయతీ తీర్మానం చేసి ఇవ్వడం జరిగిందని, అయితే కొత్త శ్రీనివాసులు చేనేత కార్మికుల అభివృద్ధికి ఉపయోగించకుండా గ్రామపంచాయతీ స్థలాన్ని సర్వే నెంబర్ 530 ని ఏల్,పి నెంబర్ 44/94 గా మార్చి ఒక సెంట్ స్థలాన్ని 11.45 లక్షల రూపాయలకు చొప్పున ఇతరులకు విక్రయించి రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ సెల్లులో మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అయిన మీనుగ రామాంజనేయులు, చేజాల ప్రభాకర్, మరియు జిలాన్ భాషా డిప్యూటీ తాహసిల్దార్ హరిప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ చేనేత కార్మికుల కోసం గ్రామపంచాయతీ కేటాయించిన 13 సెంట్లు స్థలాన్ని కొత్త శ్రీనివాసులు తన సొంత స్థలం మాదిరి ఇతరులకి అమ్ముకోవడం చట్టరిత్యాన్ని నేరమని దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని వారు పేర్కొన్నారు. గతంలో కూడా ఉరవకొండ పట్టణంలో పబ్లిక్ స్థలాలను తమ సొంత స్థలాలుగా కొంతమంది వ్యక్తులు అమ్మకడం జరిగిందని అన్నిటిపై కూడా సమగ్ర విచారణ జరిపి గ్రామ పంచాయతీ స్థలాలను కాపాడాలని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సీపీఐ నాయకులుకు త్రీవ గాయాలు

విశాలాంధ్ర - పుట్లూరు : మండల పరిధిలోని అరకటివేముల

గ్రామా నికి చెందిన సిపిఐ సభ్యులు సీనియర్ నాయకులు పెద్ద కొండయ్య కు రోడ్డు ప్రమాదంలో త్రీవ గాయాలు. వివరాలలోకెళితే తాడిపత్రికి పని నిమిత్తం వెళ్లి పని ముగించుకొని తిరిగి తన సొంత గ్రామం అరకటివేములకు వెళ్లుతుండగా ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర తిమ్మలచెరువు గ్రామానికి చెందిన యువకులు బండి నెంబర్ ఏపీ02 ఏఆర్0510 గల ద్విచక్ర వాహనంతో మద్యం మత్తులో అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో త్రీవ గాయాలు కాగా తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించడం జరిగింది. సమాచారం తెలుసుకున్న సిపిఐ నాయకులు మండల కార్యదర్శి పెద్దయ్య, సహాయ కార్యదర్శి రమేష్, లక్ష్మీనారాయణ ఆసుపత్రికి వచ్చి పెద్ద కొండయ్యను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎఫ్ఐఆర్ నమోదు చేయించి వారితోపాటు అనంతపురం వెళ్లడం జరిగింది.

మణిపూర్ సీఎం రాజీనామా చేయాలి

విశాలాంధ్ర- జేఎన్టీయూఏ: మణిపూర్ లో మహిళలపై జరిగిన

ఘటన కు బాధ్యుడిగా సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుళాయి స్వామి, ఏఐవైఏఎఫ్ అధ్యక్షుడు ఆనంద్ కుమార్, జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ పేర్కొన్నారు. మణిపూర్ ఘటనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యపు వైఖరిపై సోమవారం అనంతపురం రైల్వే స్టేషన్ వద్ద మహిళలతో మానవహారం నిర్వహించి నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మానవీతను మరిచే.. రాజ్యాంగ హక్కులను హరించి వేస్తున్నారని అన్నారు. నేరస్తులను ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శులు మోహన్ కృష్ణ, ధనంజయ, జిల్లా నాయకులు దేవా చాంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతమ్మ, లింగమయ్య, బంగారు బాషా పాల్గొన్నారు.

అనారోగ్యస్తురాలికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తాడిపత్రి: అనారోగ్యంతో బాధపడు తున్న పేద కుటుంబానికి ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి సేవా ట్రస్ట్ చైర్మన్ ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో తన కుమారుడు ఉమ్మడి జితేందర్ రెడ్డి మూడవ పుట్టినరోజు సందర్భంగా తన కుమారునితో కలిసి సోమవారము ఆ కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని నందలపాడు పప్పూరు రోడ్డులో ఉన్న సాయి బాబా గుడి సమీపంలో సుధాకర్ నల్లబండల ఫ్యాక్టరీలో పనిచేసే రేష్మాభి, వలి దంపతుల కుమార్తె రేష్మిక లివర్ సమస్యతో బాధపడుతుంది.ఆరు నెలల క్రితం కామెర్లు కాగా నాటు వైద్యం చేయించారు. నయం కాకపోవడంతో అనంతపురం సర్వజన హాస్పిటల్లో జాయిన్ చేశారు. అక్కడ బాగా కాక పోవడంతో కర్నూలు హాస్పిటల్ కి తీసుకెళ్లారు. అక్కడ అన్ని పరీక్షలు చేసి పాప లివర్ పూర్తిగా డామేజ్ అయిందని, మార్చడానికి 45 లక్షలు ఖర్చు అవు తుంది. లేదంటే ప్రతిరోజు టాబ్లెట్స్ వాడాలి నెలకు ఒకసారి ఆ అమ్మాయి పొట్టలో చేరిన నీటిని తొలగించాలి లేకపోతే పాప బ్రతకదు అని వైద్యులు చెప్పారు. వీరు కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు. అంత డబ్బు పెట్టుకోలేక ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాయం చేస్తే వైద్యం చేయించు కుంటాము అంటున్నారు. ఎవరైనా దాతలు వీరికి సహాయం చేయదలిస్తే చేయవచ్చు అని ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బీసీ,జేసీబీ రాజ గోపాల్,ఉమ్మడి అశ్విత, వరప్రసాద్, వెన్నపూస అమర్నాథ్ రెడ్డి, రవిశంకర్, మాబు వలి పాల్గొన్నారు. వలి పాప తండ్రి సెల్ :9059959917.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 25,జూలై 2023

ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

విశాలాంధ్ర - కదిరి : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎస్ యు ఐ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కి పిలుపునిస్తున్నామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్, ఎస్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి పవన్ తెలిపారు. పట్టణంలో బాలుర జూనియర్ కళాశాలలో విద్యాసంస్థల బంధుకు సంబంధించిన గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నల్లజోడు పవన్, శేషం మహేంద్ర, ఎస్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి పవన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తూ అధికారంలోకి రాగానే సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో చదువుతున్న విద్యార్థులకు సన్న బియ్యాన్ని ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని, ప్రభుత్వ

నూతన భవనాలను కట్టిస్తానని హామీ ఇచ్చి అధికారం వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. తదితర విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈనెల 25వ తేదీన రాష్ట్ర వ్యాప్త పిలుపులో జిల్లా వ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు విద్యాసంస్థల బంద్‌కి పిలుపునిస్తున్నామన్నారు జిల్లా వ్యాప్తంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా నాయకులు దుద్దుకుంట కిరణ్ కుమార్ రెడ్డి, విగ్నేష్ ,మధుసూదన్,గుర్రప్ప ,చలమారెడ్డి ఎస్ ఎస్ యు ఐ నాయకులు గోవర్ధన్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు ఎకరాకు పదివేలు సాగు సాయం అందించండి

విశాలాంధ్ర - పుట్టపర్తి : కౌలు రైతుకు ఎకరాకు 10000 సాగు సాయం అందించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటమయ్య పేర్కొన్నారు. సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో గణేష్ కూడలి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాటమయ్య మాట్లాడుతూ రైతాంగం సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ తరహాలో ప్రతి రైతు, కౌలు రైతుకు ఎకరాకు పదివేల రూపాయలు సాగు సాయం అందించాలన్నారు. కేరళ ప్రభుత్వ తరహాలో రుణ విముక్తి చట్టాన్ని తీసుకొని రావాలన్నారు. రైతుల పంపుసెట్లకు స్మార్ట్ మీటర్స్ బిగించరాదన్నారు. 50 సంవత్సరాలు పూర్తయిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రైతుల వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. ప్రతిరోజు ఏదో ఒకచోట రైతులు, మహిళా రైతులు అప్పుల భారం ఎక్కువై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలు ఆపడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నీటి జలాలు సమృద్ధిగా ఉండే విధంగా ప్రతి చెరువుకు నీటిని నింపడానికి హంద్రీనీవా కాలవ మరమ్మతులు చేపట్టి ప్రతి చెరువుకు అవసరమైన పిల్ల కాలువలను ఏర్పాటు చేసి రైతుల బోర్లు ఎండిపోకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జెట్ పేరుతో నిలువునా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం అర్హులైన రైతులకు రాయితీ కింద డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. రైతాంగం సమస్యలు పరిష్కారం అయ్యేవరకు రైతుల పక్షాన పోరాటం

సాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం రైతు సమస్యల పైన కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవీ రమణ,జిల్లా అధ్యక్షులు హనుమంత రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు మహాదేవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరెడ్డి, రైతు సంగం సహాయ కార్యదర్శి చలపతి,రైతు సంఘం జిల్లా నాయకులు మధు, ధర్మారం మండల నాయకులు శ్రీరాములు,పోలేపల్లి ముత్యాలప్ప రామగిరి మండల ప్రధాన కార్యదర్శి, కనగానిపల్లి మండల రైతు సంఘంఅధ్యక్ష కార్యదర్శులు గోవిందు, బంగారు ఈశ్వరయ్య, పుట్టపర్తి సిపిఐ పట్టణ కార్యదర్శి గౌస్ లాజం, సహాయ కార్యదర్శి వెంకటనారాయణ,సిపిఐ కనగానపల్లిమండల కార్యదర్శి బాలరాజు, లక్ష్మీదేవి మహిళా నాయకురాలు, రమణమ్మ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు విరివిగా ప్రజలు హాజరు

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల కేంద్రంలోని స్థానిక

ఆర్బికే కేంద్రంలో సోమవారం డివిజన స్థాయి స్పందన కార్యక్రమానికి ప్రజలు విరివిగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ కలెక్టర్ కార్తిక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల ప్రజలే కాకుండా ఇతర మండలాల నుంచి కూడా ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సబ్ కలెక్టర్‌కి వినతులు అందజేయడానికి క్యూలైన్ కట్టారు. ఇందులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు,ఎంపీడీవో రామ్ కుమార్, వైద్యాధికారి రామకృష్ణ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గంజాయి సరపరా చేసే వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురము రూరల్ పరిధిలోని గోల్లాపురం ఇండస్ట్రియల్ ఏరియా లో అక్రమంగా గంజాయిని సరపరా, అమ్ముతున్నారని రాబడిన సమాచారం మేరకు, శ్రీ సత్య సాయి జిల్లా యస్ వి.మాధవ రెడ్డి, ఐపీయస్ ఆదేశాల మేరకు హిందూపురము డీయస్ పి. కంజాక్షన్ ఆధ్వర్యంలో రూరల్ ఇన్స్పెక్టర్ యమ్. క్రిష్ణారెడ్డి, యస్ ఐ. అబ్దుల్ కలం ఆజాద్, లేపాక్షి యస్ ఐ.షేక్ మునీర్ అహమ్మద్ గార్ల నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గోల్లాపురం ఇండస్ట్రియల్ ఏరియా లో గంజాయి ని ట్రాన్స్పోర్ట్ చేస్తున్న ఒడిషా రాష్ట్రం దిగపహండి తాలూకా పుడమరి గ్రామస్థుడయిన నిలాంచల్ ప్రధానిని సోమవారం ఇండస్ట్రియల్ ఏరియాలో అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 1500 గ్రాముల గంజాయిని సీజ్ చేశామని, ఇంకొంత మంది ఈ నేరము లో పాల్గొన్నారని వారందరూ ప్రస్తుతం పరారీలో ఉన్నారని వారిని తొందరలో పట్టుకొంటామని,రూరల్ సీఐ.కృష్ణారెడ్డి తెలిపారు.

రహదారి కోసం తహసిల్దార్ కి వినతి

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పరిధిలోని గోరంట్ల తహసీల్దార్ కార్యాలయానికి సమీపంలో ఉన్న బూడిద దిన్న పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల సౌకర్యార్థం రాకపోకలు కొనసాగిస్తున్న రహదారులు అన్ని ఆక్రమణకు గురికావడంతో ఆ ప్రాంత ప్రజలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని తమరు దయ ఉంచి రహదారుల సమస్య పరిష్కరించాలని స్థానిక తహసిల్దార్ రంగనాయకులు కి బూడిద దిన్న పరిసర ప్రాంత ప్రజలు వినతీ పత్రం అంద జేశారు,స్పందించిన తహసిల్దార్ సంబంధిత అధికారులను విచారణకు ఆదేశించి త్వరితగతిన రహదారి సమస్య పరిష్కరిస్తాం మని హామీ ఇచ్చారు. గోరంట్ల మాజీ పట్టణ అధ్యక్షులు మేదర శంకర, వార్డు సభ్యులు షేక్ అతావుల్లా, బూడిద దిన్న పరిసర ప్రాంత నిర్వాసితులు నల్లబండ్ల ఈశ్వరయ్య, పెద్ద మునిస్వామి, అశోక్ నాయక్, హసనప్ప. షఫీ .బాషా. ఫక్రోద్దీన్ హైదర్ వలి, ఖాదర్, శ్రీరాములు,అశ్వర్థప్ప పాల్గొన్నారు.

అయ్యంకి వెంకటరమణయ్య జయంతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయములో సోమవారము గ్రంథాలయ పితామహుడు, పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య 133వ జయంతి వేడుకలను పాఠకుల నడుమ, ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. తదుపరి వారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సత్యనారాయణ, శివమ్మ, రమణా నాయక్, గంగాధర్, అధిక సంఖ్యలో పాఠకులు పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం జాషువా 52వ వర్ధంతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

సాహితీ ప్రవంతి ఆధ్వర్యంలో గుర్రం జాషువా 52వ వర్ధంతి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వర్ధంతి సందర్భంగా "తెలుగు భాష రక్షణ- మన బాధ్యత" అంశంపై పాఠశాల హెచ్ఎం శైలజ అధ్యక్షతన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రధాన భక్త ఏలూరి వెంకన్న మాట్లాడుతూ తెలుగు కవులు వంటి ఘనులు లేరు, తెలుగుతనము వంటి తీయదనం లేదు, చరిత్రకారుల మధ్య భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ తెలుగు భాష ప్రాచీనమైనదని తెలిపారు.అనంతరం సాహితీ ప్రవంతి జిల్లా కన్వీనర్ హరి మాట్లాడుతూ భాషా దినోత్సవాలు జరుపుకోవడం ఆరోజు మాత్రమే భాష గొప్పతనం గురించి మాట్లాడుకోవడమే కాదు, అమలుకు కృషి చేయాల్సిన బాధ్యత అందరిమీద ఉందని తెలిపారు. అనంతరం హిందీ పండితులు వేణుగోపాల చారి ఉర్దూ టీచర్ తెలుగు భాష గొప్పతనం ప్రాముఖ్యత గురించి వివరించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

భూ పంపిణీలో అనర్హులను తొలగించాలి

విశాలాంధ్ర - ఓబుళదేవరచెరువు : ప్రభుత్వం చేపడుతున్న అసైన్మెంట్, భూ పంపిణీలో అనర్హులను జాబితా నుంచి తొలగించాలని సిపిఐ నాయకులు డిమాండు చేసారు. తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు చెప్పిన వాళ్ళకే భూ పంపిణీలో అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆరోపించారు. కేవలం భూ పంపిణీ వైయస్సార్ పార్టీ నాయకుల కోసమే నిర్వహిస్తున్నట్లుగా ఉందని, గ్రామాల్లో బహిరంగ విమర్శలు, ఆరోపణలు వస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ , సర్వే సిబ్బంది అర్హులను పక్కనపెట్టి అనర్హులుకు భూ పంపిణీలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని ఆరోపించారు. కొండకమర్ల పంచాయతీలో సాగులో లేకున్నా సాగులో ఉన్నట్లుగా రికార్డులు సిద్ధం చేస్తూ స్థానికేతరులకు పట్టాలు ఇచ్చేందుకు రెవెన్యూ సిబ్బంది సిద్ధమైనట్లు ఆరోపించారు. మండల వ్యాప్తంగా భూ పంపిణీలో అధికంగా

అనర్హులకే ఇస్తున్నారని వెంటనే అనర్హులను తొలగించాలని డిమాండ్ చేశారు. భూ పంపిణీలో అర్హులకు అన్యాయం జరిగితే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామనాథ్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చలపతి నాయుడు, మండల సహాయ కార్యదర్శి సుధాకర్, రమణా, రవి, రామాంజనేయులు దేవేంద్ర అంజనప్ప, రమణప్ప, నాగరాజు, వెంకటరమణ, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతి భద్రతలపై ప్రత్యేక చొరువ చూపాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములో శాంతి భద్రతలపై ప్రత్యేక చొరువను చూపాలని, పోలీస్ శాఖ పై ప్రజలకు మంచి నమ్మకాన్ని కలిగించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ తో పాటు ఇన్స్పెక్షన్ నిర్వహించారు. అనంతరం వివిధ రికార్డులను, ఫైల్స్ లను వారు పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ దీర్ఘకాలిక కేసులను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని, కేసులు యొక్క ప్రగతి నమోదును ఎప్పటికప్పుడు కంప్యూటర్లో నమోదు చేయాలన్నారు. ఫ్యాక్షనిస్టు, మట్కా గ్యాంబ్లింగ్ తదితర అసాంఘిక

కార్యకలాపాలపై ప్రత్యేక నిఘాలు ఉంచాలన్నారు. స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారున్ని సమస్యను అడిగి, పరిష్కరించే దిశలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీలు, అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరిగిన త్వరితగతిన కేసులు నమోదు చేస్తూ, టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజా, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకి హాల్ టికెట్ ఇవ్వని కళాశాలలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొన్ని ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యం వారు కళాశాల ఫీజుకు సంబంధం లేకుండా విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వడం లేదని లేదని అటువంటి కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతలయ్య నియోజక వర్గ అధ్యక్షులు శివ సోమవారం ఆర్డిఓ కార్యాలయంలోని డీఏవో కతిజున్ కుప్రా కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ,ధర్మవరం పట్టణంలో ఉన్న ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యం వారు కళాశాల ఫీజు కడితేనే విద్యార్థులకు హాల్ టికెట్లు ఇస్తామని ఫీజుల కోసం ఒత్తిడి చేస్తున్నారు అని, ఇది ఎంతవరకు సమంజసమని వారు తెలిపారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం జగన్ అన్న విద్యా వసతి దీవెన రెండు విడతలు విడుచగా ఈ ఎగ్జామ్స్ సెమిస్టర్ రాయడానికి విద్యార్థులకు మరొక రెండు విడుదల చేయనుండగా ఆ యొక్క వసతి దీవెన విడుచకపోగా, విద్యార్థులే స్వయాన తమ సొంత డబ్బుల్ని కళాశాల కడితేనే విద్యార్థులకు హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను ఒత్తిడికి గురి చేసి ఫీజులు కట్టించుకొనుటకు విద్యార్థులను నానా రకాలుగా ఇబ్బంది పెడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి తక్షణమే ఇప్పుడు ఉన్నటువంటి ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాల కు చర్యలు తీసుకొని విద్యార్థులకు కళాశాల సంబంధం లేకుండా విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కోరుచున్నాముఅని తెలియజేసారు ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు జి.సాయికిరణ్, ఎన్.రవికుమార్, బి.నందగోపాల్, ఎ.విష్ణు,డి.హాసిక్,ఎస్.చందు పాల్గొన్నారు.

టేకులోడు సెజ్ ఇంక లేనట్టే.. మీ పొలాలు మీరు సాగు చేసుకోండి

విశాలాంధ్ర-చిలమత్తూరు: పరిశ్రమల స్థాపన కోసం టేకులోడు భూములను ప్రభుత్వం ఎంపిక చేసింది అయితే కొన్ని కారణాలవల్ల టేకు లోడు భూములను సెజ్ తీసుకోలేదు రైతులు మా భూములు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కార్తీక్ ని కోరారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రైతుల మీ పొలాలు మీరు సాగు చేసుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే అప్పుడు నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. అంతవరకు మీ పొలాలలో మీరు సాగు చేసుకోవచ్చున్నారు.ఎవరు అనుమతులు అవసరం లేదన్నారు. మండలలో రైతు భరోసా కేంద్రంలో సోమవారం డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమంలో రైతులు సబ్ కలెక్టర్ వివరించారు.స్పందనలో భారీగా సమస్యలు వెల్లివేత్తాయి. భూ సమస్యలపైనే ఎక్కువగా వినతులు వచ్చినట్లుగా తెలిసింది వివిధ సమస్యలతో రైతులు ప్రజలు సబ్ కలెక్టర్ లకు వినతి పత్రాలు అందజేశారు. మర కొత్తపల్లి సచివాలయంకు అద్దె చెల్లించాలని రామకృష్ణారెడ్డి సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు సచివాలయం వచ్చినప్పటి నుంచి మా భవనంలో అద్దెకు ఉంటున్నారు అయితే ఇంతవరకు నగదు చెల్లించలేదని సబ్ కలెక్టర్ తెలియజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు స్థానికంగా లేరు.....మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ముగ్గురు డాక్టర్లు ఉన్నారు అయితే ఒక్కరు మాత్రమే

స్థానికంగా ఉన్నారు మిగిలిన ఇద్దరు మాత్రం స్థానికంగా లేరని సబ్ కలెక్టర్ తెలియజేశారు వారిని కూడా స్థానికంగా ఉండేలా చూడాలని మండల ప్రజలు కోరారు ప్రజలు ఆస్పత్రికి వెళితే వైద్యం చేసే డాక్టర్లు లేరని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అమ్మ ఒడి పథకం రాలేదని విద్యార్థి తల్లి వినతి పత్రం సమర్పించారు. ఓ టి ఎస్ ఇంటి పట్టా మార్పు కి 10000 కట్టించుకున్నారు. ఇంతవరకు మాకుఎలాంటి పట్టా ఇవ్వలేదని సబ్ కలెక్టర్ మొరపెట్టుకున్నారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలపైనే ఫిర్యాదులు వచ్చినట్లుగా తెలిసింది. స్పందనకు వచ్చిన అర్జీలను శాఖలకు పంపిస్తున్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు వీఆర్వోలు సచివాల ఉద్యోగులు పాల్గొన్నారు.

మణిపూర్ లో మానవ హక్కులు కాపాడండి

విశాలాంధ్ర-హిందూపురం: మణిపూర్లో జరుగుతున్న హింసాత్మక దాడులు వెంటనే ఆపాలని శనివారం పట్టణంలో క్రైస్తవ సంఘాలు, ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో చర్చి నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం హిందూపురం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మండల తాసిల్దార్ హసీనా సుల్తానాకు వినతి పత్రం సమర్పించారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మణిపూర్లో గత మూడు నెలల నుండి మహిళలకు రక్షణ లేకుండా హింసాత్మక దాడులకు పాల్పడుతున్న వారిపైన కేంద్ర ప్రభుత్వం, అ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళల పైన విపరీతమైన దాడులు అఘాయిత్యాలు జరుగుతున్నాయని, వీటి పైన మౌనంగా ఉన్న మోడీ ప్రజలకు సమాధానం చెప్పాలని, ప్రపంచ దేశాలు సైతం స్పందించిన దేశ ప్రధాని కేవలం రెండు నిమిషాలు మాత్రమే మణిపూర్ సంఘటనపై మాట్లాడటం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. మణిపూర్ లో కుకి గిరిజనులను వివస్త్రాలను చేసి నగ్నంగా ఊరేగించడం భారతదేశంలోని మహిళలను అవమానపరచడమేనని భారత్ మాతాకీ జై అని చెబుతున్న వారంతా భారతమాతను

నడిరోడ్డులో నగ్నంగా ఊరేగిస్తున్నప్పుడు ఏమయ్యారని, కుకీ మహిళలు భారత మహిళలు కాదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వెంటనే మౌనం వీడి మణిపూర్లో శాంతిని నెలకొల్పాలని మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పాస్టర్ల అసోసియేషన్ నాయకులు నాగేంద్ర కుమార్, సూర్య ప్రకాష్, ప్రజా సంఘాల నాయకులు ఉదయ్ కుమార్ లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్, సిపిఐ హిందూపురం పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, చైతన్య గంగిరెడ్డి, ఓపిడిఆర్ శ్రీనివాసులు, ముస్లిం నగర ఉమర్ ఫరూక్, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు అంజినప్ప, ఎమ్మెస్ఎఫ్ రవికుమార్, కాంగ్రెస్ నాయకులు అమానుల్లా, జమీల్, కౌన్సిలర్లు మల్లికార్జున, సిఎన్పి. చిన్నమ్మ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జగనన్న సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 40 వార్డులలో రోజు మార్చి రోజు ప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్న సురక్ష కార్యక్రమాలు మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్లు వేముల జయరాం రెడ్డి, శంషాద్ బేగం, ఆయా వార్డ్ కౌన్సిలర్ల అధ్యక్షతన నిర్వహించడం జరిగిందని కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ఇందులో భాగంగా చివరి రోజు సోమవారం 9వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, కమిషనర్ తో పాటు తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ మాసపల్లి సాయి కుమార్ మాట్లాడుతూ ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరంలాగా మారిందని, అవసరమైన సర్టిఫికెట్లను గంటల వ్యవధిలోనే ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధర్మవరం నియోజకవర్గానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి బాటలో నడుస్తోందని తెలిపారు. జగనన్న సురక్షతతో సమస్యలకు పరిష్కారం కల్పించబడిందని తెలిపారు.అనంతరం 11 రకాల సర్టిఫికెట్లను ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. సోమవారం లింగిశెట్టి పాలెం వెంకటేశ్వర స్వామి గుడి వెనుక భాగాన ఈ కార్యక్రమం నిర్వహించడంతో ముగింపు విజయం లభించింది అన్నారు. మొత్తం 1,112 సర్టిఫికెట్లను పంపిణీ చేశామని, 700 మందికి పైగా రిజిస్ట్రేషన్ కూడా జరిగాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ సుబ్బరాయుడు,సచివాలయాల వాలంటరీ,సిబ్బంది,పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో

పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు శశి, శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తూ అధికారంలోకి రాగానే సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో చదువుతున్న విద్యార్థులకు సన్న బియ్యాన్ని ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ప్రభుత్వ నూతన భవనాలను కట్టిస్తానని హామీ ఇచ్చి అధికారం వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు విద్యాసంస్థల బంద్ కి పిలుపునిస్తున్నామన్నారు.ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, మేధావులు విద్యా రంగ సమస్యల పరిష్కారానికై జరుగుతున్నటువంటి విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేకాట రాయులు అరెస్ట్..నగదు స్వాధీనం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో ఆదివారం రాత్రి సమయంలో వచ్చిన సమాచారం మేరకు ఐసిఐసిఐ బ్యాంకు వెనుక వైపున, బయట ప్రదేశంలో లైట్ల కింద మంగపత్త అను జూదము డబ్బును పణంగా పెట్టి, ఆడుతున్న 9 మంది వ్యక్తులను అదుపులో తీసుకొని అరెస్టు చేయడం జరిగిందని వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పేకాట ఆడుతున్న మహేష్ మూర్తి, నరేంద్ర, నారాయణారెడ్డి, వెంకటేష్, భరత్ కుమార్, హరినాథ్, సతీష్, జగదీష్, దుర్గాప్రసాద్ అనే తొమ్మిది మందిని అరెస్టు చేసి వారి వద్ద గల నగదు రూ. 20, 350 రూపాయలను, 54 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి.. సీఐ సుబ్రహ్మణ్యం ను, సిబ్బందిని అభినందించారు.

ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాలలో

నాణ్యమైన విద్యను అందిస్తామని నూతన ప్రిన్సిపాల్ యలమందలి ప్రశాంతి పేర్కొన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అతి పురాత మైన కళాశాలని ,నిష్ణాతులైన అధ్యాపకులచే బోధన జరుగు తోందని తెలిపారు.పదవ తరగతి ఉత్తీర్ణులై ఇంతవరకు ఏ కళాశాలలో చేరని వారు, చేరాలని ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 17వ తేదీ లోపల ప్రవేశాలు ఉంటాయని తెలిపారు. మా కళాశాలలో ఎంపీసీ, బైపిసి, హెచ్ఈసి, సిఇసి గ్రూపులు ఇంగ్లీష్ మీడియం అండ్ తెలుగు మీడియంలో కూడా కలదని తెలిపారు.వీటితో పాటు ఎమ్మెల్సీ సిరికల్చర్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ (ఈటీ కోర్స్), లోకేషన్లు ఇంగ్లీష్ మీడియం లలో కలదని తెలిపారు. ప్రైవేట్ కళాశాలలో తల్లిదండ్రులు వేల కొలది డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుందని,అలాగాకుండా కేవలం ప్రభుత్వం నిర్ణయించిన నగదును మాత్రమే చెల్లిస్తే చాలని బాగుంటుందన్నారు.హాస్టల్ వసతి కూడా కల్పించబడునని తెలిపా రు. త్వరలో మధ్యాహ్న భోజన పథకము ప్రభుత్వము లేదా దాతల ద్వారా విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, పట్టణంలోని పేద విద్యార్థులకు ఇది మంచి అవకాశం అని తెలిపారు. కావున తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలోనే అడ్మిషన్లు చేయించాలని వారు తెలిపారు.

మణిపూర్ సీఎం ను బర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర-పెనుకొండ: మణిపూర్ లో రాష్ట్రపతి పాలన విధించాలి, మణిపూర్ లో సీఎం ను బర్తరఫ్ చేస్తూ రాష్ట్రపతి పాలన విధించాలని, మణిపూర్ లో జరుగుతున్న రావణకష్ట ను మహిళలపై జరుగుతున్న అఘాయిత్యలను వెంటనే ఆపాలని, మహిళలకు భద్రత లేకుండా పోతున్నది వెంటనే భారత రాష్ట్రపతి జోక్యం చేసుకొని ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేస్తూ రాష్ట్రపతి పాలన విధించాలని, మణిపూర్ లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సోమవారం సత్య సాయి జిల్లా పెనుకొండ తహశీల్దార్ సువర్ణ కి ప్రజా సంఘాలు వినతి పత్రం అందజేశారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తనకల్లు: మండలం లోని గోవిందువారిపల్లి ఎస్టీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రామాయణానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎంజీ రెడ్డి సోమవారం రూ. 50 వేలు ఆర్థిక సాయం చేశారు. భవిష్యత్ లోను ఆలయాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.అడిగిన వెంటనే రామాలయానికి ఆర్థిక చేయూతను అందించిన ఎంజీ రెడ్డికిఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ వినోద్ కుమార్, వైఎస్ఆర్సీపీ యువ నాయకుడు సమరసిం హా రెడ్డి, నాయకులు పూల శంకర, అమర్, సోముశేఖర్ రెడ్డి,జగదీష్, రెడ్డెప్ప, బాల కృష్ణ పాల్గొన్నారు.

ఎ.ఇ.గా సుదర్శన్ యాదవ్ బాధ్యతలు

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని హౌసింగ్ కార్యాలయంలో సోమవారం నూతనంగా సుదర్శన్ యాదవ్ మండల హౌసింగ్ ఎ.ఇ.గా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో గుడిబండ మండలంలో విధులు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిప్యూటేషన్ పై అమడగూరు మండలానికి రావడం జరిగిందని, గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న భాను ప్రకాష్ గుడిబండకు బదిలీ కావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.